


Govt. Degree & P.G. College
One Day Workshop on

# విద్యార్థులకు ఆన్‌లైన్‌పై అవగాహన



ఆన్‌లైన్‌పై అవగాహన కల్పిస్తున్న అధ్యాపకుడు

మొువ్వ, డిసెంబర్ 11(ప్రభ న్యూస్): మొువ్వ వేమూరి సుందర రామయ్య ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఫ్యాకల్టీ ఫోరం ద్వారా శుక్రవారం మొబైల్ ఫోన్ ద్వారా వీడియోను ఎలా తయారుచేయాలి మరియు దానిని యుట్యూబ్ ఛానల్‌లో ఏ విధంగా అప్లోడ్ చేయాలి అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కళాశాల కామర్స్ అధ్యాపకులు డాక్టర్ డిసిహెచ్ అప్పారావు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా డాక్టర్ డిసిహెచ్ అప్పారావు మాట్లాడుతూ కళాశాల కమిషనరేట్ వారు నిర్వహిస్తున్న ఎల్‌ఎంఎస్ కార్యక్రమంలో 2013 మరియు 2018 సంవత్సరాలలో నియమించబడిన డిగ్రీ కళాశాలల అధ్యాపకులందరూ తప్పనిసరిగా వీడియోలను తయారు చేయవలసిందని కళాశాలల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు నిర్వంచడానికి ఉపయోగపడే వీడియోలను ఏ విధంగా తయారుచేయాలి, అందుకు అవసరమైన స్టడీ మెటీరియల్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, బహుళ ఐచ్ఛిక ప్రశ్నలను తయారి మరియు వీడియోను తయారుచేసి వాటిని యుట్యూబ్ ఛానల్‌లో ఎలా అప్లోడ్ చేయాలి అనే విషయాలను పూర్తి వివరాలతో పవర్ పాయింట్ ప్రెజంటేషన్ సహాయంతో కళాశాల అధ్యాపకులకు అవగాహన కల్పించారు. వీడియో తయారీలో వివిధ మెళుకువలను అధ్యాపకులకు అవగాహన కల్పించిన డా. డిసిహెచ్ అప్పారావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్ జగన్మోహనరావు, కళాశాల అద్యాపకులు డా. సి.బ్రహ్మయ్య, ప్రసాద్ బాబు, డా. జి.కల్పన, మాధవి, భాగ్యమణి, సునీత, ఎంఎ గఫ్ఫార్, చక్రవర్తి, కళాశాల లైబ్రేరియన్ డా. శ్రీకాంత్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Sat, 12 December 2020
https://epaper.prabhanews.com/c/56976386

